ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ పదిమందిలో కలివిడిగా తిరిగే శంకరంలో ఉన్నట్లుండి వచ్చిన మార్పు నన్ను చకితుణ్ణి చేసింది. మాట్లాడటానికి ఏమీ లేనట్లు మౌనంగా వుండిపోవడం, అందరికీ దూరంగా ఏకాంతంలో కాలం గడపడం శంకరం విషయంలో నేను గమనించిన మార్పు. శంకరం, నేనూ బాల్యం నుండీ కలిసే చదువుకొన్నాం. ఒకే చోట ఉద్యోగాలు చేస్తున్నాం. నాలుగు పదులు దాటిన స్నేహం మాది.

# మూడో వ్యక్తి

డా॥ పి.వి.రమణ



ప్రసన్నగంభీరంగా కనిపించే శంకరం ఏదో తీరని వ్యథతో కొట్టుమిట్టాడుతూ ఉండటం నా మనసును కలచివేస్తూ వుంది. సాయంకాలం నుండి వస్తూ నేనే శంకరాన్ని కదిపాను.

"శంకరం, నీవు మరోలా అనుకోకపోతే నిన్నో విషయం అడగాలనుంది."

"అడుగు చంద్రం, నీకా చనువూ, హక్కూ ఉన్నాయి కదా!" జీవంలేని నవ్వుతో నా వైపు చూస్తూ అన్నాడు శంకరం.

"హక్కుతో కాదు, ఆత్మీయతతో అడుగుతున్నాను. ఎందుకు నా నుండి దూరదూరంగా ఉంటున్నావ్? ముక్తసరిగా తప్ప మనసు విప్పి మాట్లాడ్డమే మానేశావ్. నా వల్ల ఏదైనా పొరపాటు జరిగితే చెప్పు, దిద్దుకుంటాను" అర్థింపుగా అన్నాను.

శంకరం నావైపు చూశాడు నిరామయంగా. అతడి గుండెల్లో సుళ్లు తిరిగే బాధ తాలూకు ఓ విషాదరేఖ ముఖంపై తారట్లాడింది. ఎంత దాచుకుందామని ప్రయత్నించినా సాధ్యం కానట్లు శంకరం కనుకొలకుల్లోంచి రెండు నీటి బిందువులు జారిపడ్డాయి.

"చంద్రం, పుస్తకాల్లో చదవందీ, బ్రతుకులో ఊహించందీ ఏదైనా అనుభవం జీవితంలో ఎదురైందనుకో. పరిష్కారం లభించేవరకూ బాధిస్తూనే ఉంటుంది."

"ఏమిటా అనుభవం?" ఆసక్తిగా అడిగాను.

శంకరంలో మళ్లీ మౌనం. పక్క పక్కనే రోడ్డువారగా నడుస్తున్నాం. లోగడ ఈ పట్టణం ఓ తాలూకా కేంద్రం. ఇప్పుడు మండలకేంద్రం కార్లు, బస్సులు, ఆటోలు, రిక్షాలు, ఎద్దుల బండ్లు అన్నీ ఒకే రోడ్డు మీద సహజీవనం చేస్తున్నట్లుగా సాగిపోతున్నాయి. పక్క సందులోకి

మళ్లాడు శంకరం. నేనూ వెంట నడిచాను. ఇంటి తాళం తీసి లోని కడుగువేస్తూ, "రా చంద్రం, వచ్చి కూర్చో" నన్ను లోని కాహ్వానించాడు, శంకరం లోని కెళ్లాడు.

కుర్చీలో కూర్చుని ముందు గదినంతా ఓ మారు కలియజూశాను. గోడల నిండా ప్రముఖులతో శంకరం దిగిన ఫొటోలు, రాష్ట్ర స్థాయీ, జాతీయస్థాయిల్లో 'ఉత్తమఉపాధ్యాయుడు'గా శంకరం ఎంపికైనప్పుడు ముఖ్యమంత్రి, రాష్ట్రపతి నుండి అవార్డ్ నందుకొంటున్న ఫొటోలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. నాలుగైదు బీరువాలు వివిధరకాల గ్రంథాలతో నిండి ఉన్నాయి. విద్యావిధానంపై శంకరం వ్రాసిన పుస్తకాలూ వాటిలో ఉన్నాయి. నా దృష్టిలో శంకరం ఉత్తమఉపాధ్యాయుడే కాదు, ఉత్తమరచయిత కూడా.

ముఖం తుడుచుకుంటూ శంకరం వచ్చాడు. నా ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చొన్నాడు. గుండెల్లో గూడు కట్టుకొన్న వ్యథతో శంకరం ముఖం మ్లానమై ఉంది. అతని కళ్ల కింద నల్లని లోయలు.

పరిశీలనగా శంకరాన్ని చూస్తున్న నా గుండె తరుక్కుపోయింది. శంకరం నావైపు చూస్తూ అన్నాడు.


"చంద్రం, మనిషి కొన్ని విశ్వాసాలు పెంచుకొంటాడు. వాటికి విఘాతం కలిగితే విలపిస్తాడు. నా విషయంలోనూ ఇదే జరిగింది. ఒకరికి చెప్పుకోలేని బాధ నాది. తట్టుకోవడం ఈ చిన్న గుండెకు సాధ్యం కావడం లేదు. ఈ వయసులో గుండె కోత. ఈ గరళాన్ని మింగటం జీవిత చరమాంకంలో ఉన్న నాకు వీలు కావడం లేదు. ఈ స్థితిలో నీ పరామర్శ నాకు కొంత ఉపశాంతి నిచ్చింది" చెప్తూ ఒక్క క్షణం ఆగాడు శంకరం.

నేను అయోమయంగా శంకరాన్ని చూస్తూ ఉండిపోయాను.

"గత ఏడాది తీర్థయాత్రలకు వెళ్లి వచ్చాను గుర్తుందా చంద్రం?"

"గుర్తుండకపోవడమేమిటి? మీ దంపతులతో పాటు, మీ అత్తగారికి, ముగ్గురు మరదళ్లకూ, మీ షడ్డకుడు దీపక్‌కూ, ఒకే కంపార్ట్‌మెంట్‌లో బెర్త్‌ల రిజర్వేషన్ కొఱకు నానా అవస్థ పడాల్సి వచ్చింది కూడా."

"అట్లా అందరం కలిసి వెళ్లాలనే నేను తాపత్రయపడ్డాను. అదే నా పాలిటి శాపంగానూ మారింది. మనశ్శాంతి దూరమైంది. కొత్త బాధను కొనుక్కు తెచ్చుకున్నట్లైంది" చెప్తున్న శంకరం గొంతు గాద్గదికమైంది. ముఖం అటు వైపు తిప్పుకొని టవల్‌తో కళ్లు తుడుచుకునే



## జెనీలియా నిర్ణయం

ప్రతి వారూ కొత్త సంవత్సరం నాడు లేదా జన్మదినాల్లో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అలాగే బాలీవుడ్‌లోకి ప్రవేశించిన కొత్త నటి జెనీలియాడిసౌజా కూడా ఓ అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్ల క్రితమే అనుకుందట, సెలవులు, పుట్టినరోజుల్లో కూడా మిత్రులతో పార్టీలూ, గట్రా చేసుకోకుండా పనే చేయాలని. 'తుఝే మేరీ కసమ్' గర్ల్ అని పేరు పడ్డ జెనీలియా అలాగే చేస్తూంది. కూడా. క్రిస్‌మస్ రోజు కూడా పని చేసింది. ఎందుకో ఇలాంటి నిర్ణయం!

ప్రయత్నం చేశాడు.

శంకరాన్ని ఓదార్చే ప్రయత్నం చేశాను.

"యాత్రలో తొలి మజిలీగా తిరుపతికి చేరాం. మరునాడు వైకుంఠ ఏకాదశి. తిరుమల వీథులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఎంతో ప్రయత్నం మీద ఓ ప్రయివేట్ లాడ్జిలో రెండు గదులు దొరికినై. పై అంతస్థు గదిలో నేనూ, నా భార్యా, క్రింది గదిలో మిగతా అందరూ సర్దుకున్నాం. మరునాడు దైవదర్శనం గూర్చి నేను ఆలోచిస్తున్నాను. సాయంత్రం నాలుగ్గంటలైంది. మెట్లు దిగి కిందకు వచ్చాను..." శంకరం కంఠం జీరబోయింది. నా వైపు చూశాడు. ఆ చూపు నిండా విషాదమే.

"క్రింద వరండాలో ఓ మూల నా భార్యా, దీపక్ మాట్లాడుకొంటూ కనిపించారు. వాళ్లు నన్ను గమనించే స్థితిలో లేరు. మిగతా అందరూ గది లోపల ఉంటే వాళ్లిద్దరూ రహస్యంగా మాట్లాడుకొనే విషయమేమిటో! అప్పట్లో నేనా విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. వాళ్లిద్దర్నీ డిస్టర్బ్ చేయటమెందుకని బయటకు నడిచాను నేను. మరునాడు వెంకటేశ్వరుని దర్శనం లభించింది. నాలుగ్గంటలు క్యూలో నిలబడాల్సి వచ్చింది. ఆ సాయంత్రమే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లో హైదరాబాద్‌కు బయలుదేరాం. మా చిన్న మరదలూ, ఆమె భర్త దీపక్ బాంబే ఎక్స్‌ప్రెస్‌లో 'పూణె'కు వెళ్లారు. మా మరదలక్కడ ఉద్యోగం చేస్తూ వుంది..." శంకరం చెప్తూ నావేపు చూస్తూ అడిగాడు. "బోర్ కొడుతున్నదా చంద్రం?"

లేదన్నట్లు అడ్డంగా తల ఊపాను. శంకరం మనసును వికలం చేసేంత విషయం ఇందులో ఏమీ లేదు కదా-అని నేను ఆలోచిస్తున్నంతలోనే మళ్లీ శంకర చెప్పడం ఆరంభించాడు.

"ఆ తర్వాత వారం రోజులకు త్ర్యంబకం, శిరిడీయాత్రకు బయలుదేరాం. మా దంపతులతో పాటు అత్తగారు, ఇద్దరు మరదళ్లూ ఉన్నారు. మా చిన్న మరదలున్న పూణెలో రైలు దిగాం. ఆ మరునాడు అందరం కలిసి టాటా సుమోలో త్ర్యంబకం బయలుదేరాం. త్ర్యంబకం చేరుకొనే సరికి సాయంత్రం నాలుగ్గంటలైంది. దీపక్ సూచన మీద సుమోను దేవాలయం తూర్పు ద్వారం వద్ద ఆపాడు. దేవాలయానికి ఉత్తర ద్వారం ముఖ ద్వారం. భక్తులు ఆ ద్వారం నుండే ప్రవేశిస్తారు. టాక్సీలు ఆ ద్వారం సమీపంవరకూ వెళ్తున్నాయి. గత సంవత్సరం నేను త్ర్యంబకం వెళ్లినప్పుడు టాక్సీని ఉత్తరముఖ ద్వారం వద్దే ఆపాడు డ్రైవర్. టికెట్లు వగైరా అక్కడే లభిస్తాయి. ఆ అనుభవంలోనే నేను డ్రైవర్ని ప్రశ్నించానిట్లా. "ఈ తూర్పు ద్వారం దగ్గర ఎందుకాపావు? పైగా ఇది ఆలయానికి వెనుకవైపు కూడా." ఈ విషయంలో తనకే సంబంధం లేకపోయినా "దీపక్‌ను ఏమైనా అంటే నేనూరుకోను" అంటూ నా భార్య రోషాన్ని ప్రదర్శించింది. నా భార్య దీపక్‌ను వెనకేసుకురావడం చూసి నేను నివ్వెరబోయాను. పైగా అందరి ముందూ దీపక్‌ను వెనుకేసుకొస్తూ నన్ను వారించింది. మా అత్తగారు కానీ, మరదళ్లుకానీ నా భార్య దుందుడుకు పోకడమా, నోటి దురుసునూ ఖండించిన పాపాన పోలేదు. పోనీ నా భార్య ఏమైనా చిన్నపిల్ల అంటే కాదు. అయిన దానికీ, కాని దానికీ ఆవిడ ఇట్లా దీపక్‌ను వెనుకేసుకొస్తూ నన్ను అవమానించడం నా మనసును గాయపరుస్తూనే వుంది. నన్ను పట్టించుకోకుండా ఆమె తనవాళ్లతోనే దైవదర్శనం చేసుకొంది. పైగా మీకు శివదర్శనం కాదంటూ నన్ను శపించింది. ఆమె అకారణఆగ్రహానికి నేను అవాక్కైపోయాను. దంపతులు కలిసి దైవదర్శనం చేసుకోవడం రివాజు. నా విషయంలో ఇది పరాస్తమైంది. ఆమె శపించినట్లుగానే నాకు దేవాలయంలో శివలింగదర్శనం కాలేదు.

గర్భగుడిలో నీరు ఊరుతున్నందున శివలింగాన్ని యథాస్థానాన్నుండి తీసి వేరేచోట ఉంచారుట. నాకేర్పడ్డ మనఃక్షోభలో నేనది గమనించ లేకపోయాను. ఆలయం బయటకు వచ్చాను. టాటా సుమో ఉన్న చోట లేదు. దేవాలయానికి దూరంగా ఓ సందులో సుమోని ఆపి అందరూ అందులో కూర్చొన్నారు అప్పటికే. నేను వచ్చానా లేదా-అని పట్టించుకొన్నవారు లేరు. 'రాకూడని అతిథి'లా ఉంది నా పట్ల వాళ్ల ప్రదర్శన. ఆ చీకట్లోనే సుమోను వెదుక్కుంటూ వచ్చి అందులో కూర్చొన్నారు. శిర్డీకి ప్రయాణమయ్యాం."

చెప్పడం ఆపి భారంగా ఊపిరి పీల్చుకున్నాడు శంకరం. పెద్దగా నిట్టూర్చాడు. "అవునూ... నిన్నూ చాలా విసిగిస్తున్నాను. పనికిమాలిన నా గొడవంతా వెళ్లబోసుకొంటూ. టీ చేసి తెస్తానుండు." నేను వద్దంటున్నా వినకుండా లోపలి కెళ్లాడు శంకరం.

నా మనసంతా దిమ్మెక్కిపోతూ ఉంది, శంకరం చెప్పింది విని. ఈ ఉత్తమమానవునికి ఇన్ని ఇబ్బందులా? ఏ నాడూ ఎవరికీ ఇంత అపకారం చేసి ఎరుగని ఈ సహృదయుడిలో ఇంత బాధ పేరుకుపోయి ఉందా? మొదటి భార్య చనిపోయిన తర్వాత దాదాపు పిచ్చివాడయ్యాడు శంకరం. వంటా, వార్పూ తనే చేసుకొనేవాడు. ఎంత మంది ఎంత వొత్తిడి పెట్టినా మళ్లీ పెళ్లికి ఒప్పుకొన్నాడు కాదు. మా అందరి ప్రోద్బలంమీద పునర్వివాహానికి ఒప్పుకొన్నాడు. కష్టసుఖాలు కలబోసుకొంటూ శేషజీవితాన్ని ప్రశాంతంగా గడుపుతారని మిత్రులం ఆశించాం. రెండో వివాహం తర్వాత అత్తవారింటి కెళ్లివచ్చిన శంకరం మానసికంగా దెబ్బ తిన్నట్లుగా కనిపించాడు. ఓ అయిదారు సంవత్సరాల వరకూ అత్తవారింటి ఛాయలకే వెళ్లలేదు శంకరం. ఆ నోటా ఈ నోటా తెల్సిందేమిటే రెండో భార్య శంకరం పట్ల చాలా కటువుగా వ్యవహరించిందనీ, నోటి దురుసుతో అనరాని మాటలన్నదనీను. దేవాలయంలాటి ఇంటిలోకి 'కుక్క'లా జొరబడ్డావని నిందించిందట. సున్నితమనస్కుడైన శంకరం ఆ అవమానానికి క్రుంగిపోయాడు. ద్వితీయం చేసుకొని, అందులోనూ ఈ వయసులో చాలా తప్పు చేశానని, నా వద్ద తన ఆవేదనను ఒకటి రెండు మార్లు వెళ్లబోసుకొన్నాడు కూడా.

"టీ తీసుకో చంద్రం!" టీ కప్పు నాకందిస్తూ శంకరం.

ఇరువురం టీ తాగాం. టీ కప్పు ప్రక్కన బెడుతూ "టీ బ్రహ్మాండం!" అన్నాను. నా పొగడ్త శంకరం మనోవ్యథను ఏ కొంతైనా తీర్చినట్లు లేదు.

"నా సోది చెప్పూ నిన్ను విసిగిస్తున్నాను కదూ?" శంకరం.

"ఇది నేను సోదిగా భావించడం లేదు."

"శిర్డీ బయలుదేరాం కదా! చీకటి పడింది. మార్గమధ్యంలో ఎక్కడైనా టీ తాగాలనిపించింది. రోడ్డు పక్కనే ఉన్న ఓ హోటల్ ముందు సుమో ఆపాడు డ్రైవర్. కారులో వాళ్లనుద్దేశించి 'టీ తాగి వెళ్దాం' అన్నాన్నేను. అందరూ అంగీకారం తెలిపారు. దీపక్ కారు దిగబోతున్నాడు, టీకి ఆర్డరివ్వడానికి. 'నీవు కారు దిగొద్దు. టీ తేవద్దు దీపక్' అంటూ నా భార్య హుకుం జారీ చేసింది. దీపక్ ఆగిపోయాడు. తల కొట్టేసినంత అవమానంతో చితికిపోయాను. భర్త టీ తాగాలని కోరుకోవడం, దిగబోతున్న మరిదిని భార్య వద్దని వారించడం, అదీ అందరి సమక్షంలో. ఆవిడ నన్నంత పనికిరాని వ్యక్తిగా పరిగణించడం, నాకూ టీ తేవడం దీపక్‌కు అవమానంగా ఆవిడ



భావించడం, అన్నింటికన్నా నన్ను క్షోభకు గురి చేసిందేమిటంటే, కారులో ఉన్న వారిలో ఒక్కరు కూడా నా భార్య అనుచితవైఖరిని ఖండించక పోవడం. ఒక భార్య తన వాళ్లందరి ముందూ ఇంత శత్రువైఖరితో ప్రవర్తించడం. ఎంత గొప్ప బ్రతుకు నాది! రాష్ట్రపతి అవార్డ్ పొందిన ఉత్తమ ఉపాధ్యాయుణ్ని కదూ?" శంకరం గొంతు జీరబోయింది. కళ్ల నిండా కన్నీరు. ఓదార్చే ప్రయత్నం చేశాను. తమాయించుకోలేక వెక్కి వెక్కి ఏడ్చాడు.

బయట చీకటి చిక్కబడింది. వెన్నెల కొబ్బరి మట్టల్నుండి జారి చీకటి వెలుగుల రేఖలల్లుతూ ఉంది. ఆ రేఖలు శంకరం ముఖం మీద పడి అతనిలో గూడుకట్టుకొన్న విషాదాన్ని వెలికి తోడుతున్నాయి.

ఎటువంటి శంకరం ఎట్లా అయిపోయాడు? మనసులో ఆక్రోశించాను. పది నిముషాల తర్వాత ఈ లోకంలోకి వచ్చాడు శంకరం.

"ఆ రాత్రి మేం ఉండటానికి రెండు డీలక్స్ రూంలు దొరికాయి శిర్డీలోని 'యాత్రిక్ నివాస్'లో. ఒక రూంలో నేనొచ్చి పడుకున్నాను. మనసంతా అల్లకల్లోలంగా ఉంది. నిస్సత్తువుగా పక్క మీద వాలిపోయాను. ఒక అరగంట తర్వాత నా భార్య కూడా వాళ్ల వాళ్లున్న గదిని వదిలి, నా గదిలోకి వచ్చి పడుకుంది. కొంతసేపు మా ఇద్దరి మధ్యా మాటల్లేవు.

" 'దీపక్ పట్ల నీకింత అభిమానం దేనికి?' ప్రశ్నించాను సరైన సమాధానం రాదని తెలిసికూడా.

" 'లేచిపోయే ఆడదాన్ని ఎవరూ ఆపలేరు' అంటూ సందర్భశుద్ధి లేని వ్యాఖ్య.

"ఆమెతో మాట్లాడి ప్రయోజనం లేదని భావించాను. మనసు నిండా తెలియని క్షోభ. నిద్ర వచ్చే ఆస్కారం లేదు. తెల్లవారుజామున అయిదుగంటలకు సాయిబాబాకు మహాఆరతి ఇస్తారు. అప్పుడు బాబాను దర్శిస్తే మనశ్శాంతి లభిస్తుందంటారు. తెల్లవారుజామున నాలుగింటికి లేచాను. స్నానాదులు ముగించాను. నా భార్య ఇదంతా గమనిస్తూనే ఉంది. 'నాతోపాటు నీవూ దర్శనానికొస్తావా?' ఆమెను అడిగాను. రాలేనంది. కాళ్లు నొప్పులంది. ఆమె రాదని నాకు తెలుసు.

"బాబా దర్శనం చేసుకొన్నాను అయిదింటికి. వీళ్లందరితో కలిసి ఈ యాత్రలకు వచ్చి ఇన్ని అవమానాలెదుర్కొంటున్నందుకు చెప్పరాని బాధ కలిగింది. అటునుంచి అటే హైదరాబాద్‌కు తిరిగిపోవాలని నిశ్చయించుకొన్నాను. హైదరాబాద్‌కు బస్సు రాత్రి వేళనే బయలుదేరుతుంది. బస్ టికెట్‌కు మూడొందల రూపాయలు అడ్వాన్స్ కూడా ఇచ్చాను. తీరా ఉదయం ఎనిమిదింటికి రూంకు వస్తే తాళం వేసి వుది. చెప్పలేనంత నిస్పృహ. నా సూట్ కేస్ రూంలో వుంది. నా భార్య, అత్తగారు, మరదళ్లు, దీపక్ అంతా కలిసి గుడి కెళ్లారు. వాళ్లొచ్చేదాకా ఎదురుచూపులు చూశాను. విసుగొచ్చి పదిగంటలకు క్రింద క్యాంటీన్ దగ్గరకొచ్చాను.

"తాపీగా ముచ్చట్లు పెట్టుకొంటూ నా భార్య, ఆమె తల్లి, చెల్లెళ్లూ, దీపక్. నేనొక వ్యక్తిని కూడా వాళ్లతో వచ్చానన్న ఆలోచనే వాళ్లకు లేదు. తాళం చెవి తీసుకొని నేను హైదరాబాద్‌కు వెళ్లిపోతున్నానని వాళ్లకి చెప్పి నా గది వైపు బయలుదేరాను. విచిత్రమేమంటే 'వెళ్తే వెళ్లండి' అంటూ మా అత్తగారు నన్ను రెట్టించడం.

"గదికొచ్చి సామాను సర్దుకొంటున్నాను. నా వెనుకనే నా భార్యా, ఇద్దరు మరదళ్లు వచ్చారు. నా తిరుగు ప్రయాణాన్ని ఆపుచేసే ప్రయత్నంలో. ఆడపిల్లల మనసును నొప్పించడం ఇష్టం లేక అవమానాలన్నింటినీ దిగమింగుతూ నా ప్రయాణాన్ని విరమించుకున్నాను.

"తీర్థయాత్రల కెళ్లినప్పుడు భార్యాభర్తలు కలిసే

దైవదర్శనం చేసుకోవడమనే లోకాచారానికి విరుద్ధంగా నా భార్య ప్రవర్తించింది. త్ర్యంబకేశ్వరం, శిరిడీలలో నన్ను విడిచి వాళ్ల వాళ్లతో, ముఖ్యంగా దీపక్‌ను, వెన్నాడుతూ ఆమె దర్శనానికి వెళ్లడం నన్ను కలచివేస్తూనే ఉన్నా ఆమె పట్టించుకోలేదు. విధిలేక వాళ్లందరితోపాటే మా చిన్న మరదలుండే పూణెకు తిరుగు ప్రయాణమయ్యాను. చంద్రం, వింటున్నావా? నా బ్రతుకులో వినోదం తక్కువ. విషాదమెక్కువ. ఈ విషాదాన్ని నీకూ పంచుతున్నాను బలవంతంగా." నా వైపు నిస్తేజంగా చూస్తూ అన్నాడు శంకరం.

నా మనసంతా అశాంతి. శంకరం గుండెలో ఇంత బడబాగ్ని ఉందా? ఇంత నిప్పును గుండెల్లో పెట్టుకొంటూ గంభీరంగా తన పని తాను చేసుకుపోయే శంకరం మీద నా అభిమానం రెట్టింపైంది. అదే అన్నాను శంకరంతో.

"నాకిష్టం లేకపోయినా నాలుగైదు రోజులు పూణెలో మా మరదలింట్లో ఉండాల్సి వచ్చింది. ఈ సమయంలో మనసు విప్పి నాతో ఒక్కమాట కూడా మాట్లాడలేదు నా భార్య. ఓ రోజు ఉదయం నా ముగ్గురు మరదళ్లు కిచెన్ రూంలో ఉంటే నా భార్య, దీపక్ ముందు గదిలో చిక్కుడుకాయలకు ఈనెలు తీస్తూ కూర్చున్నారు. దీపక్ కుర్చీలో కూర్చొని ఉంటే, రొమ్ములన్నీ అతనికి కనిపించేట్లుగా కింద కూర్చొని ఉంది నా భార్య. ఈ దృశ్యాన్ని చూసి నేనేమనుకోవాలి? అనుకోవటానికి నాలో ఇంకా ఏం మిగిలి ఉంది చంద్రం?" శంకరం గొంతు పిడచ కట్టుకుపోతూ ఉంది. ఒకటి రెండు నిముషాలు శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

బయట అదే చీకటి వెలుగుల క్రీనీడలు. శంకరం ముఖంపై వాటి క్రీడలు. తేరుకున్న శంకరం మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు.

"అందరూ కలిసి కొల్హాపూర్ ప్రయాణం కట్టారు. ఓపిక లేక నేను రాలేనన్నాను. నా భార్యను నాకు తోడుగా వదిలి అందరూ టాక్సీలో ప్రయాణమయ్యారు. వాళ్లతో వెళ్లలేనందుకు నా భార్య వెక్కివెక్కి ఏడుస్తూ వుంది. ఆమె ఏడుపు చూసి నాకాశ్చర్యం వేసింది. నన్ను వదిలి నా భార్య త్రంబకేశ్వరంలో, శిరిడీలో వాళ్లవాళ్లతో కలిసి దైవదర్శనానికి వెళ్లినందుకు నేనెంత కుమిలి కుమిలిపోయి ఉంటానో ఈమె ఎందుకు గ్రహించలేకపోతూ ఉంది? వేరే బస్‌లో ఆమెను కొల్హాపూర్‌కు తీసుకెళ్లాలని నేను ప్రయత్నిస్తూ వుండగానే, ఏ కారణం చేతనో వాళ్లు వెళ్లిన టాక్సీ తిరిగి వచ్చింది. అనిష్టంగానే నేనూ కొల్హాపూర్‌కు బయలుదేరాను. ఆ రాత్రి తిరిగి పూణెకు వచ్చాం. చంద్రం, రెండు సంవత్సరాల క్రితం నాకు రెండు కిడ్నీలు చెడిపోయిన విషయం, రీ ప్లాంటేషన్



**వారనుకునేది సరి కాదు!**

'కల్ హో న హో' సూపర్ హిట్టయింది. తనను ఎవరూ కిందికి దించలేరని మరోసారి శారుఖ్ ఖాన్ నిరూపించుకున్నాడు. పెద్దవారితోనే పని చేస్తాడనే మాటొకటి శారుఖ్ విషయంలో ప్రచారంలో వుంది. "ఆ పెద్దవాళ్లెవరో నాతో పని చేసేందుకు ఇష్టపడుతున్నారంటాను. కరణ్ జోహార్, ఆదిత్య, ఫరాఖాన్-వీళ్లంతా ఎవరు? నాతో పని చేసిన కొత్తవాళ్లే. అటు పైన వాళ్లూ పెద్దవాళ్లయ్యారు. నాలోని ప్రతిభకు వాళ్ల సాయం కావాలి కనుకే కలిసి పని చేస్తుంటాం" అంటున్నాడు ఖాన్. నిజమే మరి!

జరిగిన విషయం నీకు తెలుసు కదా! శరీరమంతా శిథిలమైంది. దీనికి తోడు నా భార్య ప్రవర్తనతో మనసులో కార్చిచ్చులా రగులుతున్న వ్యథ... నా మరదలు క్వార్టర్ బయట వచ్చికలో కుర్చీ వేసుకొని ఒంటరిగా కొన్ని గంటలు గడిపాను రోజూ, నా భార్య వస్తుందేమోనన్న ఆశతో ఎదురు చూశాను. ఆమె రాలేదు సరికదా, నా వైపు కన్నెత్తి కూడా చూడలేదు." శంకరంలో నీరసంతో కూడిన ఆయాసం. క్షోభతో నిండిన గుండె ఏదో ఒకనాడు బద్దలవటమో, కరిగి కన్నీరుగా వెలికిరావడమో జరుగుతుంది. శంకరం కన్నుల్నిండా నీరు.

"అన్ని గంటలు నేను బయట కూర్చొని ఉంటే నీవూ వచ్చి నాతో కూర్చోవచ్చు కదా!" ఉండబట్టలేక ప్రశ్నించాను.

"ఈ వయసులో మీ వద్దకొచ్చి కూర్చుంటే వాళ్లేమనుకొంటారు?" నా భార్య ఎదురుప్రశ్న.

"నా పట్ల నా భార్య పెంచుకొన్న అకారణ ద్వేషానికీ, ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికీ కారణం నాకిప్పటికీ అర్థం కావడం లేదు. పడిపోయిన మనిషిని పట్టించుకోకపోవడం లోకాపచారమే కానీ, ఇక ఈ వివాహబంధాలు, రక్తసంబంధాల విషయమేమిటి? అన్నీ బాగున్నప్పుడే ఎవరినైనా అక్కున చేర్చుకొంటాం, ఆదరిస్తామంటే ఇహ ఈ బంధాలన్నీ వేస్టే కదా! ఇన్ని అవమానాలు దిగమింగుకొంటూ నేనామెతో కలిసి ఎందుకు బ్రతుకుతున్నానో తెలుసా చంద్రం?"

తెలియదన్నట్లు తలూపాను.

"మా మామగారు. ఆయన విద్యానిధి, తత్వజ్ఞాని, సౌమ్యుడు, భౌతికశాస్త్రంలో గొప్ప పండితుడు. ఈ ద్వితీయవివాహానికి నేను సమ్మతించడానికి ఆయన ఉన్నతవ్యక్తిత్వమే కారణం. రెండు సంవత్సరాల క్రితం ఆయన కన్ను మూశారు. నేనొక ఆప్తుణ్ణి కోల్పోయాను. ఆయన మనసులో కొచ్చి నా భార్య చేసిన అన్ని అవమానాలను దిగమింగుకొనేవాడిని. పూణెలో ఉన్న చివరి రోజున వరండాలో నా భార్యతో మాట్లాడే అవకాశం లభించింది. ఇంతలో కాఫీ గ్లాసులు పట్టుకొని దీపక్ వచ్చాడు. నాకు చికాకు వేసింది. 'ఏమిటీ శని' అనుకొంటూ నా చేతికిచ్చిన గ్లాసులోని కాఫీని దూరంగా పారబోశాను. చంద్రం, అప్పుడు ఆవిడ రియాక్షన్ చూడాలి. ఆగ్రహంతో, ఆవేశంతో ఊగిపోతూ ఉంది. ముఖమంతా కందగడ్డలా చేసుకుంది. దీపక్ మీద ఈగ వాలితే ఆమె సహించదన్న సత్యం మరోసారి ధ్రువపడింది. ఆ రాత్రే పూణె నుండి బయలుదేరి తెల్లారి హైదరాబాదుకు చేరుకున్నాం. ముభావంగానే ఇంటికి చేరాం. యాత్రలో నన్ను ఒంటరిని చేసినందుగ్గాని, అన్ని అవమానాలకు గురిచేసినందుగ్గాని ఆమెలో పశ్చాత్తాపమనేదే లేదు.." చెప్పడం ఆపి శంకరం అటూ ఇటూ తిరిగాడు. రెండు నిముషాల తర్వాత మళ్లీ వచ్చి కూర్చున్నాడు.

"చంద్రం, ఈ పది సంవత్సరాల నుండీ ఆమె నన్ను ద్వేషిస్తూనే ఉంది. నా ముగ్గురు పిల్లల్ని అసహ్యించుకొంటూనే వుంది. ద్వితీయవివాహానికి ముందు నాకు ముగ్గురు సంతానమున్నట్లు ఆమెకు చెప్పకుండా నేను దాచానట. ఆమెను వంచించానట. నాకు కిడ్నీ రీ ప్లాంటేషన్ అయింతర్వాత భౌతికంగా మేమిద్దరం దూరమయ్యాం. లైంగికక్రియకు నేనసమర్థుణ్నయ్యాను. శారీరకంగానే కాక మానసికంగా కూడా మేం దూరమయ్యాం. కారణం మా మధ్య

కు మూడో వ్యక్తిగా దీవక్‌ను ఆమె తీసుకు రావడమే, అతడే లోకమన్నట్లుగా ప్రవర్తించడమే! ఓ రోజు మాటల సందర్భంలో యథాలాపంగా ఆమె నడిగాను. 'దీపక్ అంటే నీకింత వ్యామోహం దేని'కని. 'అతను ఈ ఇంటి అల్లుడు' అంది నా భార్య. 'నేనూ అల్లుణ్నే కదా' అన్నాను. ఆమె నా వైపు కొరకొర చూసింది. తనను అనుమానించే మానసికమైన జబ్బు నాకుందిట. శాడిస్టునట. మెంటల్‌నట. ఇంకా నోటికొచ్చినవన్నీ అంది.

"మేడమ్ ఎక్కడకెళ్లింది?" ప్రశ్నించాన్నేను.

"నా మీద అలిగో, ఆగ్రహించో, అసహ్యించుకొనో పుట్టింటికి వెళ్లింది."

"ఒక్కడివే ఇట్లా ఎంత కాలం చేతులు కాల్చు కుంటావ్?"

"ఎక్కువ కాలం ఉండనులే. వ్యాధి శరీరమంతా అల్లుకుపోతూ ఉంది" నిర్వేదంగా అన్నాడు శంకరం.

నా గుండెల్లో చేయి పెట్టి ఎవరో కెలికినట్లుగా అయింది.

"రెండు సంవత్సరాల క్రితం మేం యాత్రలకు బయలుదేరడానికి ఒక నెలముందు మా అత్తగారి ఊరి నుండి నాకు ఉత్తరం వచ్చింది. నా భార్య, దీపక్ ఎంతో అన్యోన్యంగా కలిసి తిరిగారని ఆ లేఖ సారాంశం. మా మామగారి సంవత్సరీకా లనుకొంటా, అందరూ మా అత్తగారింటికి చేరారు, నేను తప్ప. ఆ నాడు ఆ ఉత్తరాన్నంతగా నేను పట్టించుకోలేదు. ఆ విషయం నా భార్యకూ చెప్పలేదు. కానీ, తీర్థయాత్రలో ఆమె ప్రవర్తించిన తీరు, నాకు చేసిన అవమానాలు, అయినదానికీ, కానిదానికీ ఆమె దీవక్‌ను వెనకేసుకురావడం... ఇంటికి తిరిగివచ్చాక ఆ ఉత్తరం విషయం ఆమెకు చెప్పాను. చెప్పడం కాదు. ఆ లేఖ ఆమె చేతికిచ్చాను. ఆ ఉత్తరం నేనే వ్రాయించానంది మొదట్లో. ఆ రాసిన వాడు నెల రోజుల్లో చస్తాడంది. ఇట్లా ఏవేవో, కానీ ఆ ఉత్తరంలోని విషయమంతా అబద్ధమని మాత్రం ఆమె ఖండించలేదు. కాలం పెద్ద వైద్యుడు కదా! రొటీన్ లైఫ్‌లో పడిపోయాను గుండె కోతను భరిస్తూనే. దీపక్ గురించి మా మధ్య ఘర్షణలు జరిగేవి. ఓ రోజు వెళ్లిపోతానంటూ సామాను సర్దుకొంది. ఎక్కడికన్నాను. 'నా రంకు మొగుడి దగ్గరకు, నా మరిది దగ్గరకు' అంటూ నిస్సిగ్గుగా అంది. దాంపత్యం విచ్ఛిన్నమైపోతుందన్న ఆలోచనలో ఆమె ప్రయాణాన్ని ఆపు చేశాను.

"ఇంత డైరక్ట్‌గా నీతో మేడమ్ ఇట్లా అనడం వింటానికి నాకే దుర్భరంగా ఉంది. ఎట్లా భరించావో శంకరం!" శంకరం భుజం మీద ఓదార్పుగా చేయి వేస్తూ అన్నాను.



## సిగ్గు పడే పాత్ర చేయను!

అంటున్నది కొత్త నటి శీన్. ఈమె అసలు పేరు సమీరీన్‌జైదీ. తల్లి జరీన్‌జైదీ నేషనల్ బాస్కెట్ బాల్ కోచ్. తమ్ముడు రంజీ క్రికెట్ టీమ్‌లో సభ్యుడు. జూన్ 16న పుట్టిన సమీరీన్ తొలి చిత్రం 'శీన్.' అందులో ఆ పేరుతోనే నటించి దాన్నే తన తెర పేరుగా స్వీకరించింది. "సహారా ఇండియాలో హోస్టెస్‌గా పని చేసేదాన్ని. దాని యజమాని సుబ్రతో రాయ్ నన్ను సినిమాల్లో చేయమన్నారు. నటిని అయ్యుండకపోతే ఫాషన్ డిజైనర్ అయ్యేదాన్ని. 'నిఫ్ట్' వారి ఫారమ్ కూడా నింపేశాను, ఉద్యోగం కోసం. ఆశాచంద్ర గారి దగ్గర ఇరవై రోజులు నటనలో శిక్షణ తీసుకున్నాను. సిగ్గు పడవలసిన పాత్ర తప్ప ఎలాంటి పాత్రయినా చేస్తాను. రామ్‌గోపాల్‌వర్మ, పంకజ్ పరాశర్‌ల చిత్రాల్లో చేస్తున్నాను" అంటున్నది శీన్.

శంకరం ఓ నిట్టూర్పు విడిచాడు. "చంద్రం, సాగరంలోకి దిగాక మునకకు భయపడితే ఎట్లా? ఆమె నోరు భయంకరం. ఓ భార్య, అందునా ఓ గొప్ప కుటుంబం నుండి వచ్చిన స్త్రీ నేను కలలో కూడా ఊహించని పరుషవాక్కులతో నన్ను నిందించింది. ఆ రోజు ఏదో మాటా మాటా అనుకున్నాం. ఆవిడ మాటలు, భయంకరరూపం ఆ నాడు బయటపడింది. నీవేం మొగుడివి, ముష్టి మొగుడివి, అంగం లేపలేని మొగుడివి, నీక్కూడా ఇంత పట్టుదలా? నిజంగా దీపక్‌నే పెళ్లిచేసుకుని ఉండాల్సింది. ఇవీ నా భార్య పసిడి పలుకులు. ఈ మాటల్తో నా మనసు పూర్తిగా విరిగిపోయింది. భార్యాభర్తల బంధమంటేనే చెప్పరాని భయం వేసేది. నేనావిడతో మాట్లాడ్డం మానేశాను. నా వంట నేనే చేసుకున్నాను. ఆవిడ నన్ను పట్టించుకోలేదు. తన వంట తాను చేసుకొనేది. ఒకే ఇంట్లో శత్రువులుగా ఆరు నెలలు కలిసి ఉన్నాం. నాకు అర్థం కానిదల్లా ఒకటే చంద్రం, ఇన్ని అవమానాల్ని, మాటల్ని భరిస్తూ బ్రతికే శక్తి నాకెక్కడ నుండి వచ్చిందా అని? ఇంకో వ్యక్తి అయితే ఏ నాడో గుండాగి పరలోకానికి వెళ్లి ఉండేవాడు. ఓ రోజు నేనేదో అన్నానని 'నన్ను రక్షించండి' అంటూ బజారున పడింది. నాకు శక్తి లేకపోయినా సముదాయించి ఆమెను ఇంట్లోకి తీసుకువచ్చాను. అందరి ముందూ నా బ్రతుకు నిట్లా బట్టబయలు చేసిందామె. జీవించాలి కాబట్టి ఓ జీవచ్ఛవంలా జీవిస్తున్నాను."

"శంకరం, నా ఒక్క కోరిక మన్నిస్తావా?" అనునయంగా అడిగాను.

"ఏమిటా కోరిక?"

"ఇంత బాధలో ఒంటరిగా ఎందుకు? మా ఇంటికి రా, కలిగిందేదో కలిసే తిందాం. నా మాట కాదనకు. ప్లీజ్."

"ఆఖరి ఘడియల్లో నీ వద్దకే వస్తాను. నీకన్నా నాకాత్మీయులెవరున్నారు చంద్రం?"

పసిపిల్లాడిలా వెక్కివెక్కి ఏడ్చాను ముఖం చేతుల్లో దాచుకొని.

నన్ను సముదాయిస్తూ అన్నాడు శంకరం, "చంద్రం, నాలుగు సంవత్సరాలుగా ఈ గుండె కోతను నేనెట్లా భరిస్తున్నాననుకొన్నావ్? ఏదో ఒక చిన్న ఆశ, ఏ నాటికైనా తన తప్పును ఆమె తెలుసుకుంటుందనీ, తన దాంపత్యాన్ని తాను చక్కదిద్దుకుంటుందన్న ఓ చిన్న ఆశ నన్ను నిలబెడుతూ ఉంది. అట్లాగే నేనూ మామూలు మనిషినవుతానన్న ఓ చిన్న ఆశను నీలో పెంచుకో. అప్పుడే చింతా వుండదు."

"మేడమ్‌ను తీసుకురాగూడదా?" ఆశగా అన్నాను.

"ఆమెలో ఏ మార్పూ రాందే తీసుకొచ్చీ ఫలితముండదు చంద్రం. గత నెల మా అత్తగారు మృతి చెందారు. అందర్నీ పిలిచారు. నన్నూ 'పోనీ, మీరు వస్తారా?' అంటూ నా భార్య మొక్కుబడిగా అడిగింది. అప్పటికే అక్కడకు మా చిన్నమరదలూ, దీపక్ వచ్చి చేరారు. నేను వెళ్లినా పానకంలో పుడకలా వుండాలి. అవమానాలు భరించాలి. మొక్కుబడిగా నన్ను పిలిచిన నా భార్య ఆ తర్వాత ఫోన్లో మాట్లాడటమే మానేసింది. కారణమేమిటంటే నా భార్య, దీపక్, ఆయన భార్య కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో టికెట్ రిజర్వ్ చేసు కున్నారు. ఏ విషయమైతే నా గుండె కోతకు కారణమయ్యిందో అదే పనికి నా భార్య పూనుకోవడం. దీపక్ వాళ్లతో కలిసి కోణార్క్‌లో పూణే వరకూ ప్రయాణించడం, ఒక వేళ ఆవిడ నన్ను రమ్మనమని పిలిచి వుంటే బయలుదేరి మా అత్తగారి కర్మకాండలో పాల్గొనేవాణ్ని. భార్యాభర్తలం ఇరువురం కలిసి హైదరాబాద్‌కు వచ్చేవాళ్లం. ఆవిడ కావాలనే ఇంత పథకం వేసింది. ఆమె దృష్టిలో నేను రాకూడని అతిథిని కదా!" నిర్వేదంగా నవ్వుతూ అన్నాడు శంకరం.

శంకరం గుండెల్లో క్షోభను ఉపశమింపజేసే శక్తి నాకు లేనందుకు నిస్సహాయంగా అతణ్ని చూస్తూ ఉండిపోయాను.

■